క్లుప్తంగా

గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి

భువనగిరి : పట్టణంలోని అర్బన్‌కాలనీలో నిరుపయోగంగా ఉన్న ప్రాథమిక పాఠశాల భవనంలో గ్రంథాయాలన్ని ఏర్పాటు చేయాలని డీవైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ రియాజ్ అన్నారు. గ్రంథాయాలన్ని ఏర్పాటు చేయాలని డీవైఎఫ్‌ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని ఖాళీ స్థలంలో ఓపెన్ జిమ్, వాలీబాల్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి హరీష్, సాజీద్, సాయికుమార్, జీవన్, ముబీన్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

అడ్డగూడూరు : మండల పరిధిలోని డి. రేపాక గ్రామంలోని కృషి యూత్ క్లబ్, ఊరు కన్నతల్లి సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఫినిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో 150 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫినిక్స్ ఫౌండేషన్ సంస్థ సభ్యుడు, శంకర్ హాస్పిటల్ వైజాగ్ బృందం, కృషి యూత్ అధ్యక్షులు ముక్కాముల ప్రవీణ్, సీనియర్ సభ్యులు కన్న గణేష్, భూపతి నరసయ్య, లింగమలు, భూపతి నరేష్, ప్రశాంత్, చిత్తలూరు సాయి, నాగరాజు, సైదులు, లింగాల వినయ్ కుమార్ రెడ్డి చిత్తలూరి నరేష్, మనోజ్ పాల్గొన్నారు.

రమణేశ్వరంలో పూజలు



పూజలు చేస్తున్న రమణానంద మహర్షి

భువనగిరి : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో గల రమణేశ్వరంలోని శివశక్తి షిరిడి సాయి అనుగ్రహ మహాపీఠంలో ఆదివారం సిద్ధగురు రమణానంద మహర్షి ఆధ్వర్యంలో ఆత్మ సాక్షాత్కార దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ప్రవనాలను బోధించారు.

రోడ్డు విస్తరించాలని వినతి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం : గట్టుప్పల్ నుంచి సంస్థాన్ నారాయణపురం వరకు, లచ్చమాగూడెం నుంచి శివన్నగూడెం వరకు రోడ్డు విస్తరించాలని కోరుతూ పలువురు నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో జకకలి ఐలయ్యయాదవ్, పగిళ్ల శేఖర్, జక్కలి విక్రమ్, నరిసింహ, రాములు, శంకర్‌రెడ్డి, సైదులు, జగన్, సుధాకర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి తదితరలున్నారు.

సమగ్ర విచారణ చేపట్టాలి

వలిగొండ : మండలానికి చెందిన సిరికొండ శ్రీను మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని మృతుడి చెల్లెలు పల్లవి, సమ్మక్క, బోడాలు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. శ్రీను మృతిపై అనుమానాలు ఉన్నాయని సమగ్ర విచారణ చేపట్టి చర్య తీసుకోవాలని కోరారు.

భువనగిరిలో వేధిస్తున్న ట్రాఫిక్ సమస్య

- సక్రమంగా పనిచేయని సిగ్నల్ వ్యవస్థ
- కబ్జాకు గురవుతున్న ఫుట్‌పాత్‌లు.. రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

ట్రా 'ఫికర్'



భువనగిరి ప్రధాన రహదారిలో వాహనాల రద్దీ



రోడ్డుపై పార్కింగ్ చేసిన వాహనాలు

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు పెరిగిపోతోంది. భువనగిరి జిల్లా కేంద్రంగా ఏర్పాటు కావడంతో ప్రజల రాకపోకలతోపాటు వాహనాల రద్దీ ఎక్కువైంది. దీంతో ప్రధాన రహదారుల్లో ఉదయం నుంచి రాత్రి వరకు వాహనాల రద్దీ ఉంటుంది. అయితే పట్టణంలోని పలు చౌరస్తాల్లో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ఏర్పాటు చేసిన సిగ్నల్స్ సరిగా పనిచేయకపోవడం .. ప్రధాన రాహదారులపై అడ్డగోలుగా వాహనాలు పార్కింగ్ చేయడంతో పాటు దుకాణదారులు ఫుట్‌పాత్‌లను ఆక్రమించడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. దీంతో స్థానికులతో పాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఫుట్‌పాత్‌లు కబ్జా

జిల్లా కేంద్రంలో ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురవుతున్నాయి. చిరు వ్యాపారులతోపాటు దుకాణదారులు సైతం ఫుట్‌పాత్‌లను యథేచ్ఛగా ఆక్రమించేస్తున్నారు. వస్తువులు, సామగ్రిని అడ్డుగా పెట్టడంతో పాదాచారులు రోడ్లపై నడవాల్సిన పరిస్థితి నెలకొంది. మరికొంతమంది ఒక అడుగు ముందుకేసి ఫుట్‌పాత్‌లపై షెడ్లు వేసుకొని దర్జాగా కిరాయికి ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారని.. ఈ విషయంలో కొంత మంది అధికారులకు ప్రతి నెల మామూళ్లు అందుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఫుట్‌పాత్‌లు కబ్జాకు గురవుతుండడంతో పాదాచారులు రోడ్డుపైనే రాకపోకలు సాగించాల్సి వస్తోంది.

ట్రాఫిక్ నియంత్రణపై శ్రద్ధ కరువు

ట్రాఫిక్ పోలీసులు వాహనాలకు చలాన్లు విధించడం పట్ల ఉన్న శ్రద్ధ ట్రాఫిక్‌ను నియంత్రించడంలో లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. వ్యాపార దుకాణాల సమూదాయాల ముందు, రహదారిపై ఇష్టానుసారంగా వాహనాలను పార్క్ చేస్తున్న పోలీసులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

చర్య తీసుకుంటాం

పట్టణంలోని ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే చర్య తీసుకుంటాం. త్వరలో పట్టణంలో ఆక్రమణలకు గురైన ఫుట్‌పాత్‌లను పరిశీలిస్తాం. ఫుట్‌పాత్‌ను ఆక్రమించిన దుకాణదారులపై చర్య తీసుకుంటాం.

– రామలింగం, మున్సిపల్ కమిషనర్, భువనగిరి

ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే



మాట్లాడుతున్న బండారు రవికుమార్

రామన్నపేట : ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులేనని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బండారు రవికుమార్ అన్నారు. ఆదివారం వెల్లంకి గ్రామంలో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలకు లొంగకుండా సమస్యలపై పోరాడే నాయకులను గెలిపించుకోవాలన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో రాజకీయ జోక్యం ఉండొద్దన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఆత్మీయ భరోసా ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య, వనం ఉపేందర్, కూరెళ్ల నర్సింహాచారి, ఆవనగంటి నాగేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మనర్సింహ, బాబురావు, పాశం రాంరెడ్డి, ఆవనగంటి స్వామి, మల్లయ్య, కన్నెబోయిన రాజలింగం పాల్గొన్నారు.

మత్స్యగిరి క్షేత్రంలో ఉచిత ప్రసాద వితరణ



భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీ చేస్తున్న ఆలయ చైర్మన్ నరేష్‌కుమార్‌రెడ్డి

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు భక్తులకు ఆదివారం ఉచిత ప్రసాదం వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇకనుంచి ప్రతి రోజూ భక్తులకు ఉచిత ప్రసాద వితరణ కొనసాగుతుందని ఆలయ చైర్మన్ నరేష్‌కుమార్‌రెడ్డి, ఈఓ మోహన్ బాబు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



సమావేశంలో మాట్లాడుతున్న అశోక్ గౌడ్

రాజాపేట : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ మండల విస్తృతస్థాయి సమావేశాన్ని మండల అధ్యక్షుడు మేకల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బింగి శ్రీనివాస్, పాపిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఎర్రగోకుల వినోద్, మెండు భగవాన్‌రెడ్డి, నాయకులు గాండ్ల నర్సింగరావు, దాచపల్లి రాజు, పుట్ట వీరయ్య, బూర్గు శేఖర్‌రెడ్డి, బొంగోని నర్సయ్య, ఎమ్మ కుమార్, లక్ష్మణ్, రామచంద్రం, శ్రీనివాస్, శివ, రమేష్, శంకర్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం మన్ కీ బాత్ 123వ కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి గౌరు శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, నాయకులు సజ్జనం మనోహర్, పట్టణ ప్రధాన కార్యదర్శి అన్నెపు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు మరారి విజయలక్ష్మి, అంజయ్య, అన్నెపు మంజూల, బోయిని జయమ్మ, అన్నెపు ధనలక్ష్మి, యాదగిరి, మహేష్, మల్లేషం, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని మాదాపూర్ గ్రామంలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు వీక్షించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, జిల్లా నాయకులు యాట పెంటయ్య, ఏడుముళ్ల ఆంజనేయులు, చాంద్ పాషా, చిలుకూరి రమేష్, మోత్కుపల్లి భిక్షపతి, కందుకూరి వేణు, వెంకటేష్, మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చౌటుప్పల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



రాజాపేట : ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని విశాలభారతి హైస్కూల్‌కు చెందిన 2014–2015 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు బోధించిన గురువులను సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాంటెండెంట్ చింతల చైతన్య క్రాంతివర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు నాగునాయక్, నజియా, వెంకటయ్య, సునీత, మనోహర్ రావు, పూర్వ విద్యార్థులు చిరంజీవి, హరిప్రసాద్, చంద్రకాంత్, శ్రీకాంత్, కార్తీక్, సాయిప్రియ, ప్రవళ్లిక, రేవతి, గీత తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2008– 2009 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు బోధించిన గురువులను సన్మానించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీనివాస్, సైదులు, జాన్, శశిరేఖ, సత్యనారాయణ, ప్రకాశం, పెంట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ, ఆర్థికసాయం



బొమ్మలరామారం : ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు



మోత్కూరు : చెక్కు అందజేస్తున్న దాతలు

బొమ్మలరామారం : మండలంలోని మేడిపల్లి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 2000– 2001 బ్యాచ్ పూర్వ విద్యార్థి అలివేల భర్త సాయి ఇటీవల మృతి చెందాడు. ఆ బ్యాచ్‌కు చెందిన పలువురు పూర్వ విద్యార్థులు ఆదివారం ఆమెను పరామర్శించారు. అనంతరం రూ.41 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి స్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ చైర్మన్ కొమురయ్య, గుజ్జ నగేష్, ఆనంద్, మచ్చ శానూర్, రామిడి భాస్కర్ రెడ్డి, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ఇందిరానగర్‌కు చెందిన బుషిపాక వినోద్,కందుకూరి మల్లయ్యలు ఇటీవల మృతి చెందారు. మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు ఆధ్వర్యంలో బుషిపాక వినోద్ కుటుంబానికి రూ.12 వేలు, మల్లయ్య కుటుంబానికి రూ.5 వేల చొప్పున అందజేశారు. మృతుల కుటుంబాలకు గ్రూపు సభ్యుడు బద్దం నాగార్జున్‌రెడ్డి 50 కిలోల చొప్పున బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో దబ్బెటి సోంబాబు, కారుపోతుల వెంకన్న, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ, మొరిగాల శ్రీను, అవిశెట్టి స్వామి, గడ్డం లక్ష్య, దాసరి తిరుమలేష్, బోడ బాబూరావ్, ఎండీ.షాకీర్, బండారు ప్రశాంత్‌రెడ్డి, గడ్డం సోమనర్సయ్య, జిట్ట సాయికుమార్, నవీన్, దాసరి ఎలేందర్, మహేష్, మల్లేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని అరూరు గ్రామానికి చెందిన బోళ్ల శేఖర్ మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని ఆదివారం కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంత రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర నరసింహ, సుక్క ముత్యాలు, కోడితల కరుణాకర్, కోపుల బాలరాజు,బుర్ర శ్రీ శైలం, సత్తయ్య , అంజయ్య, మల్లేష్, ముత్యాలు నరసింహ, అర్జున్, కిష్టయ్య, నాగరాజు, సిద్దయ్య, నిమ్మల రామచంద్రు, నరసింహ, లింగస్వామి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

మునుగోడు: పుట్టి పెరిగిన గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు దాతలు ముందుకు రావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కోరారు. మునుగోడు మండలంలోని కోతులారం గ్రామానికి చెందిన ఉద్యోగులు ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. ఆదివారం విద్యార్థులకు టై, బెల్టు, షూలతోపాటు ఇతర వస్తువులను శ్రీనివాస్‌గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి మల్లేషం, ఎస్‌ఐ ఇరుగు రవి, కందుల జగదీశ్వర్‌గౌడ్, గుజ్జ ప్రవీణ్, కమటాల ప్రశాంత్, బంగారు చందు పాల్గొన్నారు.

పాల సంఘాల చైర్మన్లు, డైరెక్టర్ల ఎన్నిక



యాదగిరిగుట్ట రూరల్ : మాసాయిపేట చైర్మన్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న నాయకులు



తుర్కపల్లి : పాల సంఘం చైర్మన్‌ను సన్మానిస్తున్న పాడి రైతులు

తుర్కపల్లి : మండలంలోని పలు గ్రామాల్లోని పాల సంఘాల ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. తుర్కపల్లి పాల సంఘం చైర్మన్‌గా బోయిని కూమార్, డైరెక్టర్లుగా బోయిని మల్లేష్, బోయిని శ్రీహరి ఎన్నికయ్యారు. మాదాపూర్ చైర్మన్‌ను ఒగ్గు ఆంజనేయులును ఎన్నుకున్నారు. గంధమల్ల గ్రామ పాల సంఘం చైర్మన్‌గా బొత్త రాములు ఎన్నికయ్యారు. బండ తండాలో వాంకుడోతు చైర్మన్‌గామహేందర్, డైరెక్టర్లుగా సుదాకర్, నరేందర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో చంద్రం, బోయిని కృష్ణ, సత్తయ్య, మహిపాల్, సతీష్, మాజీ సర్పంచ్ లలితా శ్రీనివాస్, రామునాయక్, లక్ష్మన్, లచ్చిరాం, శ్రీనివాస్, శ్రీనువాస్, పనుగట్ల సుదర్శన్, కోమరయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మాసాయిపేట గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికను ఆదివారం నిర్వహించారు. చైర్మన్‌గా ఎర్రగుంట కిష్టయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా పోరెడ్డి కేశవరెడ్డి, హనుమంత రెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్లు ఒంటేరు ఇంద్రసేనారెడ్డి, గొట్టిపర్తి మల్లేశం, ఎన్నికల అధికారి బండకింది కృష్ణ పాల్గొన్నారు.

రాజాపేట : మండంలోని బేగంపేట గ్రామంలోని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. చైర్మన్లుగా బొమ్మగాని రామస్వామి, నీల భిక్షపతిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా బైర భిక్షపతి, మూల లింగం, చిన్నం బాలస్వామి, కిష్టయ్య ఎన్నికయ్యారు.

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామ పాల సంఘం ఎన్నికను ఆదివారం నిర్వహించారు. చైర్మన్‌గా మాలిగ సిద్దులును, డైరెక్టర్‌గా బత్తిని లక్ష్మీనర్సమ్మను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గద్దమీది పాండరి, మొగులాల్, అయిలయ్య, మీరాల కుమార్, మహోదయ్, యాదయ్య, మల్లయ్య, రమేష్, మాధవరెడ్డి, దయాకర్‌రెడ్డి, ఫుల్లారెడ్డి, సురేష్, మల్లయ్య, శంకరయ్య, దయాకర్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని సుంకిశాల పాల సంఘం ఎన్నికను ఆదివారం నిర్వహించారు. చైర్మన్‌గా బొక్క రామకృష్ణారెడ్డి, డైరెక్టర్లు పోలేపల్లి బాలకృష్ణ, గూడూరు నర్సిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చెరుకు శివయ్య గౌడ్, ఈతప రాములు, మొగిలిపాక నరసింహ, సత్యనారాయణ రెడ్డి, పోలేపల్లి శ్రీనివాస్, శంకరయ్య, ఇంజమూరి రమేష్, అశోక్, జంగయ్య, జగన్, శ్రీను, ఎల్లస్వామి, భిక్షపతి, జ్ఞానేశ్వర్, జంగారెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలోని శివ శంకర్ పాల ఉత్పత్తిదారుల సంఘం ఎన్నికను ఆదివారం నిర్వహించారు. చైర్మన్‌గా ఎడ్ల భగవంత్‌ను, డైరెక్టర్లుగా మత్రిపెల్లి యాదయ్య, బరిగెల సూర్య, నారాయణలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు ముప్పిడి నరసింహ, దుడ్డు రేణుక, చెలగొల్ల మచ్చగిరి, బరిగెల శేఖర్, బర్ల రవి, ముప్పిడి శ్రీను, ముక్కాముల శ్రీశైలంతో పాటు మాజీ సర్పంచ్ మత్రిపల్లి యాదయ్య, మచ్చగిరి, కొంపెల్లి ముత్తయ్య మున్సిపాలిటీ పరిధిలోని ఆరెగూడెంలోని కామధేనువు పాల ఉత్పత్తిదారుల సంఘం ఎన్నికను ఆదివారం నిర్వహించారు. చైర్మన్‌గా బద్దం స్వామిరెడ్డి , డైరెక్టర్లుగా మూసుకు వెంకట్‌రెడ్డి, కొణతం లింగారెడ్డి, జక్క మధుసూదన్, దేవరపల్లి విద్యాసాగర్‌రెడ్డి, కన్నెబోయిన పరమేష్, గజ్జి మల్లేష్, జిట్టా నరేష్, నల్ల ఆలియా, జిట్ట యాదమ్మ ఎన్నికయ్యారు.

రేఖ బుగ్గయ్యకు నివాళి

రామన్నపేట : మండలంలోని జనంపల్లి మాజీ సర్పంచ్ రేఖ యాదయ్య తండ్రి బుగ్గయ్య మృతిచెందాడు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, టీపీసీసీ ఉపాధ్యక్షుడు దైద రవీందర్‌లు ఆదివారం బుగ్గయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పోచబోయిన మల్లేశం, బొక్క మాధవరెడ్డి, కన్నెబోయిన బలరాం, జెట్టి సైదులు, చలమల్ల లింగారెడ్డి, నడిగోటి క్రిష్ణ, వంగాల యాదయ్య, నక్క నరేందర్, ఆగు సత్యనారాయణ, జోగు మల్లేష్, ఐలయ్య, లింగయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని పూజలు



సంస్థాన్‌నారాయణపురం : బట్టోనిబావిలో కప్పకాముడు ఆడుతున్న మహిళలు

సంస్థాన్ నారాయణపురం: వర్షాలు కురవాలని కోరుతూ మండలంలోని ఆరెగూడెం, గుజ్జ, బట్టోనిబావి గ్రామాల్లో ఆదివారం పూజలు నిర్వహించారు. బట్టోనిబావి గ్రామంలో కప్పకాముడు ఆడారు. అరెగూడెం, గుజ్జ గ్రామాల్లో గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు.

రాజాపేట : మండలంలోని కొత్తజాల గ్రామంలో ఆదివారం వర్షాలు కురియాలని పూజలు చేశారు. కప్పతల్లి ఆట ఆడారు.

నేడు ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామానికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

చెత్త తరలింపులో నిర్లక్ష్యం



మున్సిపల్ ట్రాక్టర్ నుంచి జారి పడుతున్న చెత్త

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించే సమయంలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. చెత్తను తరలించేటప్పుడు చెత్త గాలికి ఎగిరి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ చెత్త తరలించే ట్రాక్టర్లు, ఆటోల డ్రైవర్లు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. టార్పాలిన్లు, కవర్లు ఏర్పాటు చేసుకోకుండానే చెత్తను తరలిస్తున్నారు. దీంతో గాలికి చెత్త ఎగిరి వెనుక నుంచి వచ్చే వాహనదారులపై పడుతుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. డంపింగ్‌యార్డుకు పోయే సరికి వాహనంలోని సగం చెత్త రోడ్లపైనే పడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. చెత్త ట్రాక్టర్ నుంచి ఖాళీ కొబ్బరి బొండాలు, బాటిళ్లు జారీ పడుతుండడంతో ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తను తరలించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు



కొర్రతండాలో రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్



దాకుతండాలో..



యాదగిరిగుట్ట : మల్లాపురంలో చేతికి అందే ఎత్తులో ఏర్పాటు చేసిన మినీ ట్రాన్స్‌ఫార్మర్

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని మండలంలోని కొర్రతండా, డాకుతండాలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. కొర్రతండాలో రోడ్డు పక్కనే చేతికందే ఎత్తులో రక్షణ వలయం లేకుండా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. అదే విధంగా డాకుతండాలో రోడ్డు పక్కన, ఇళ్ల మధ్యలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. సంబంధిత అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

యాదగిరిగుట్ట : మండలంలోని మల్లాపురం లో ఓ ఇంటి ఎదుట పిల్లలకు అందే ఎత్తులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించారు. చిన్న పిల్లలకు అందే ఎత్తులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మరో చోటుకు తరలించాలని పలువురు కోరుతున్నారు.

శిథిలావస్థలో వాటర్‌ట్యాంక్

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ శిథిలావస్థకు చేరింది. గ్రామంలోని రామాలయం వెనక, రైల్వే ట్రాక్ పక్కన గల ఈ వాటర్ ట్యాంకును 30 ఏళ్ల క్రితం నిర్మించారు. ప్రస్తుతం ట్యాంకు కింది భాగంలో, పిల్లర్లకు ఇనుప చువ్వలు తేలి ఎప్పుడు కూలుతుందో తెలి యని పరిస్థితి నెలకొంది. నిర్లక్ష్యం చేస్తే ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉంది. శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంకుకు మరమ్మతులు చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



తేలిన ఇనుప చువ్వలు



వంగపల్లిలో శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్